క్లుప్తంగా

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి



దిమ్మగుడిలో ప్రచారం చేస్తున్న కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

పెద్దవడుగూరు: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎం చేసుకుందామని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కుమారుడు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి కోరారు. శనివారం మండలంలోని పి.వీరన్నపల్లి, కొండూరు, దిమ్మగుడి గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఎమ్మెల్యేగా పెద్దారెడ్డిని, ఎంపీగా శంకరనారాయణను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, ఎంపీటీసీలు, సర్పంచులు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటేయండి



నక్కనదొడ్డి తండాలో ప్రచారం చేస్తున్న నైరుతీరెడ్డి, నిషితారెడ్డి

గుంతకల్లు రూరల్: అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని మున్సిపల్ చైర్మన్ నైరుతీరెడ్డి, ఆమె సోదరి నిషితారెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం వారు మండలంలోని నక్కనదొడ్డి, నక్కనదొడ్డి తండా, తిమ్మాపురం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరశైవ లింగాయత్ రాష్ట్ర డైరెక్టర్ పాటిల్ యుగంధర్ రెడ్డి, ఎంపీపీ టీవీ మాధవి, నాయకులు, కార్యకర్తలతో కలసి వారు ప్రతి ఇంటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీగా శంకరనారాయణ, ఎమ్మెల్యేగా వై.వెంకట్రామిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎం చేసుకుందామన్నారు.

ఆటో, క్యాబ్ డ్రైవర్లు వైఎస్సార్‌సీపీకి మద్దతివ్వాలి



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ ఐటీ వింగ్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి

గుత్తి: ఆటో, క్యాబ్ డ్రైవర్లు వైఎస్సార్ సీపీకి మద్దతు ప్రకటించాలని వైఎస్సార్‌సీపీ ఐటీ వింగ్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి కోరారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో శనివారం ఆటో, క్యాబ్ డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల వైఎస్ జగన్ పాలనలో వాహన మిత్ర పథకం ద్వారా రూ.1,307 కోట్లు ఆటో, క్యాబ్ డ్రైవర్లకు జమ చేశారన్నారు. సీఎం జగన్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమన్నారు. కార్యక్రమంలో నాయకులు జ్ఞానేశ్వర్ రెడ్డి, హరినాథ్, కోటేశ్వరరావు, కాశీరావు, క్యాబ్, ఆటో డ్రైవర్లు సురేష్, బాల, శివ, విజయ్, నరసింహ, శేఖర్, కిరణ్, కేశవ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించండి



పుప్పాలలో ఓటు అభ్యర్థిస్తున్న కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి

యాడికి: సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ ఐదేళ్లు పాలన సాగించారని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. మండలంలోని పుప్పాల గ్రామంలో శనివారం సాయంత్రం ఆయన ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సంక్షేమాభివృద్ధి కొనసాగాలంటే సీఎంగా జగన్ కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా కేతిరెడ్డి పెద్దారెడ్డి, అనంతపురం ఎంపీగా శంకర నారాయణను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు అలాగే మండలంలోని రాయల చెరువు శివాలయం వీధిలో మూడో రోజు స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు తలారి నాగేష్, ఉపేంద్రగౌడ్, మధు, జిలాన్ ప్రచారం నిర్వహించారు. జెడ్పీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, నాయకులు బాలా రమేష్‌బాబు, భోగాతి బ్రహ్మానందరెడ్డి నాయకులు దొడ్డి దేవేంద్ర, ప్రసాద్, లక్ష్మీరంగారెడ్డి, సుదర్శన్, సుధాకర్, తాండా నాయక్ పాల్గొన్నారు.

అవకతవకలకు పాల్పడితే జాబ్‌కార్డు రద్దు

యల్లనూరు: ఉపాధి పనుల్లో అవకతవకలకు పాల్పడితే జాబ్‌కార్డు రద్దు చేస్తామని ఏపీఓ షబ్బీర్‌బాషా హెచ్చరించారు. మండలంలోని యల్లనూరు, పెద్దమల్లేపల్లి తదితర గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పని ప్రదేశంలో ఉన్న మస్టర్ తనిఖీ చేశారు.

జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందాం

• తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



జేసీ సొంత గ్రామం జూటూరులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



24వ వార్డులో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకుడు రవికుమార్‌రెడ్డి తదితరులు

పెద్దపప్పూరు: సంక్షేమ పథకాల సారధి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి సీఎం చేసకుందామని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కోరారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన మండలంలోని జూటూరు, తిమ్మనచెరువు, చింతరపల్లి, చిన్నపప్పూరు, రామకోటి, పెద్దపప్పూరు, చాగల్లు, తబ్జూల, శింగనగుట్టపల్లి గ్రామాల్లో పర్యటించారు. గ్రామస్తుల సమస్యలను తెలుసుకోవడంతో పాటు జగనన్న ఐదేళ్ల పాలనలో అందించిన సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే వివరించారు. ఈ నెల వలంటీర్లు లేక సమీపంలోని గ్రామ సచివాలయానికి కాలినడకన వెళ్లి, మండుటెండలో పడిగాపులు కాచి పింఛన్ తెచ్చుకున్నామని, చంద్రబాబులాంటి వారికి ఓటేస్తే ముప్పుతిప్పలు పెడతారని జగనన్నకే మా ఓటని అవ్వాతాతలు ఎమ్మెల్యే ఎదుట అన్నారు. మళ్లీ వచ్చేది జగనన్న ప్రభుత్వమేనని, వలంటీర్లే మీఇంటి ముంగిటకు వచ్చి పింఛన్ పంపిణీ చేస్తారని ఆయన భరోసా ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ తాడిపత్రి నియోజకవర్గంలో జేసీ సోదరుల నియంతపాలను గురించి మీకందరికీ తెలుసన్నారు. ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతో వారు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ సానుభూతిపరులను భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందదన్నారు. ఎవ్వరికీ భయపడకండి,, నిర్భయంగా ఓటేయాలని.. మీకు ఎలాంటి కష్టం వచ్చినా వైఎస్సార్‌సీపీ ఆదుకుంటుందన్నారు. ఈ నెల 19న తాడిపత్రి టీడీపీ అభ్యర్థి జేసీ అస్మిత్ రెడ్డి నామినేషన్ వేయడానికి వస్తున్న తరుణంలో జేసీ దివాకర్‌రెడ్డి తనయుడు పవన్ కుమార్ రెడ్డి ప్రతి ఒక్కరూ రెండు దొంగ ఓట్లు వేసి టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ఈ మాటలతో ఇన్నాళ్లూ జేసీ సోదరులు ఇలాగే దొంగ ఓట్లతో గెలిచారా? అన్న అనుమానం కలుగుతోందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అనిల్‌కుమార్ రెడ్డి, సర్పంచు రమేష్‌నాయుడు, ఎంపీపీ వెంకటరామిరెడ్డి, వైస్ ఎంపీపీ పప్పూక కళావతి, ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వేమనాథరెడ్డి, జిల్లా పార్లమెంటు జనరల్ సెక్రటరీ రవిప్రసాద్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రామ్మూర్తిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పెద్దిరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ అమర్‌నాథరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు హాజీవలి, స్థానిక నేతలు ఎర్రగుడి రామ్మోహన్ రెడ్డి, రవికుమార్ రెడ్డి, జేసీ రంగారెడ్డి, వెంకటరామిరెడ్డి, నారాయణస్వామి, బిందెల భాస్కర్ రెడ్డి, శివారెడ్డి, రాజారెడ్డి, సూరి, జనార్దన్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

తాడిపత్రిరూరల్: పట్టణంలోని 13, 24వ వార్డుల్లో శనివారం ఎమ్మెల్యే పెద్దారెడ్డి సమక్షంలో పలు కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. పట్టణంలోని 13వ వార్డులోని సుంకులమ్మ పాలెంకు చెందిన రాజారాం ఆధ్వర్యంలో దేవర, రఘురాం, దేవా, సింగరయ్య, నాగసుబ్బరాయుడులతోపాటు పలు కుటుంబాలు పార్టీలో చేరాయి. పట్టణంలోని 24వ వార్డుకు చెందిన టీడీపీ నాయకుడు రవికుమార్‌రెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో జేసీ ప్రభాకర్‌రెడ్డి కోసం కృషి చేశారు. జేసీ తీరు నచ్చక ఎమ్మెల్యే పెద్దారెడ్డి సమక్షంలో పార్టీలో రవికుమార్‌రెడ్డితోపాటు గోవర్ధన్‌రెడ్డి, రాజారెడ్డి, మహేశ్వరరెడ్డి, అరుణ్‌కుమార్‌రెడ్డి తదితరులు వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి కండువా కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌హన్‌రెడ్డికి మద్దతుగా పార్టీలో చేరామని వారు తెలిపారు. తాడిపత్రిలో ఎమ్మెల్యే పెద్దారెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పేరం స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

శింగనమలలో వీరా నామినేషన్



నామినేషన్ వేసి బయటకు వస్తున్న వీరాంజనేయులు. చిత్రంలో బోయ గిరిజమ్మ, పైలా నరసింహయ్య, ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల: శింగనమల వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా టిప్పర్ డ్రైవరు ఎం.వీరాంజినేయులు శనివారం ఉదయం 11 గంటలకు మొదటి సెట్‌ను ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెన్నెల శ్రీనుకు అందజేశారు. ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, జెడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, మండల కన్వీనర్ బాలకృష్ణతో కలసి వెళ్లి ఆయన నామినేషన్ దాఖాలు చేశారు. నామినేషన్‌కు ముందు శింగనమల రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

తాడిపత్రిలో మూడు

తాడిపత్రి: తాడిపత్రి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న టీడీపీ అభ్యర్థి జేసీ అస్మిత్‌రెడ్డి తరఫున జేసీ సుదీప్‌రెడ్డి శనివారం ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. అలాగే జాతీయ చేతివృత్తుల ఐక్య వేదిక పార్టీ తరఫున నీలూరి రుషింగప్ప నామినేషన్ వేశారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజా సమితి పార్టీ తరఫున నల్లాని రమేష్ నాయుడు రెండో సెట్ నామినేషన్‌ను ఆర్‌ఓ రాంభూపాల్‌రెడ్డికి సమర్పించారు.

గుంతకల్లు ఒకటి..

గుంతకల్లు: గుత్తి ఆర్‌ఎస్‌కు చెందిన న్యాయవాది ఎం.ఖమర్‌బేగం ఆర్వో కార్యాలయానికి వెళ్లి ఆర్వోవాకా శ్రీనివాసులురెడ్డికి నామినేషన్ అందజేశారు. ఆమె హైకోర్టు న్యాయవాది కాగా ఆమె భర్త అన్వర్‌బాషా బాలాజీ జిల్లా జడ్జిగా పనిచేస్తున్నారు.

మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభంజనమే..



ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు శంకరనారాయణ, వీరాంజనేయులుకు డప్పులతో స్వాగతం పలుకుతున్న దృశ్యం



వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు

• ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు శంకరనారాయణ, వీరాంజనేయులు

శింగనమల: రాష్ట్రంలో మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభంజనం తప్పదని వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి శంకర నారాయణ, ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు అన్నారు. మండలంలోని చిన్నమట్లగొంది, పెద్ద మట్లగొంది, ఈస్ట్ నరసాపురం, సోదనపల్లి గ్రామాల్లో వారు శనివారం ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డితో కలసి జోరుగా ప్రచారం చేశారు. గ్రామాల్లో మహిళలు, ప్రజలు వారికి ఘన స్వాగతం పలికారు. వారు మాట్లాడుతూ ప్రజలందరికీ సంక్షేమం అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేన్నారు. కులమతాలు, పార్టీల బేధం లేకుండా పథకాలను అందించారన్నారు. ప్రజల వద్దకు వెళ్తుంటే.. జగనన్న అందించిన పథకాల వల్ల తాము బాగుపడ్డామంటూ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు.గత చంద్రబాబు పాలనలో సంక్షేమ పథకాలకు పేదలను దూరం చేశారన్నారు. కేవలం వారి పార్టీ కార్యకర్తలకే పథకాలను అందించారన్నారు. చంద్రబాబు మోసం చేయడానికీ తప్పుడు వాగ్దానాలతో ముందుకు వస్తున్నారని, ఎవరు నమ్మొద్దన్నారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని వారు అభ్యర్థించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డి, ఎంపీటీసీ చిన్న జయన్న, సర్పంచ్ బొమ్మన గోపాలురెడ్డి, నాయకులు కోరే రాముడు, నీలకంఠ, చాగంటి సాయి చరణ్‌కుమార్‌రెడ్డి, శివమ్మ, శ్రీనివాసులు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తాం



గుంతకల్లులో రాజీనామా అనంతరం ఎమ్మెల్యే వైవీఆర్‌ను కలసిన 37వ వార్డు వలంటీర్లు

గుంతకల్లుటౌన్: రాష్ట్ర ప్రజలందరి ఆశీర్వాదంతో రెండోసారి సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన మొదటిరోజు నుంచే గ్రామ/వార్డు వలంటీర్ల వ్యవస్థను యథావిధిగా కొనసాగించడం ఖాయమని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి అన్నారు. నిస్వార్థంగా ప్రజలకు సేవలందిస్తున్న తమపై చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ నిందలు వేయడాన్ని నిరసిస్తూ శనివారం పట్టణంలోని 2, 3, 6, 19, 20, 26, 27, 31, 37 వార్డులకు చెందిన 109 మంది వలంటీర్లు తమ ఉద్యోగాలకు రాజీనామా చేశారు. అనంతరం ఎమ్మెల్యే వైవీఆర్‌ను ఆయన క్యాంప్ కార్యాలయంలో కలసి మద్దతు తెలిపారు. ఎమ్మెల్యే వైవీఆర్‌ను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించడానికి తామంతా సిద్ధమంటూ నినదించారు. జగన్‌ను మరోసారి సీఎం చేసుకుంటామన్నారు. రాజీనామా చేసిన వలంటీర్లను ఎమ్మెల్యే వైవీఆర్‌తో పాటు కౌన్సిలర్లు గంగమ్మ, దర్గాచెన్నమ్మ, మహాలక్ష్మి, వార్డు ఇన్‌చార్జ్‌లు బట్నాపాడు సుంకప్ప, రంగన్న, శేఖర్, పరుశురాముడు, నాయుడు అభినందించారు. కాగా 27వ వార్డు వలంటీర్లు రాజీనామా చేసిన అనంతరం వార్డులో ర్యాలీ నిర్వహించారు.

వలంటీర్ల రాజీనామా

గుత్తి రూరల్: మండలంలోని అనగానదొడ్డి, కరిడికొండ గ్రామాలకు చెందిన ఎనిమిది మంది వలంటీర్లు రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను శనివారం ఈఓఆర్డీ శివాజీరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా వలంటీర్లు మాట్లాడుతూ చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు తమ పట్ల అనుచితంగా మాట్లాడినందుకు నిరసనగా రాజీనామా చేశామన్నారు. ఎన్నికల్లో గుంతకల్లు ఎమ్మెల్యేగా వై.వెంకట్రామిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తామన్నారు. సంక్షేమ పథకాలు ఇంటింటికీ చేరాలంటే జగన్ మళ్లీ సీఎం కావాలన్నారు. వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.

ముఖ్యమంత్రి జగన్‌తోనే స్వర్ణయుగం



ప్రచారం చేస్తున్న కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సీబీ మంజునాథ్‌రెడ్డి

పామిడి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే స్వర్ణయుగం సాధ్యమని వైఎస్సార్‌సీపీ నేత, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సీబీ మంజునాథ్‌రెడ్డి, మండల ఇన్‌చార్జ్ సీబీ జానకిరామిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కలూరు దిలీప్‌రెడ్డి, పట్టణ కన్వీనర్ జోజోడే కుమార్, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎల్ మధుసూదన్‌రెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి అన్నారు. శనివారం స్థానిక 8, 9, 10 వార్డుల్లో ఆ వార్డుల ఇన్‌చార్జ్‌లు రఘువీర, అనుంపల్లి సూరి, బోయ రామచంద్ర సారథ్యంలో వారు మూడు బృందాలుగా ఏర్పడి ప్రచారం నిర్వహించారు. టీడీపీ అధినేత చంద్రబాబు, ప్యాకేజీ దత్తపుత్రుడు పవన్‌కళ్యాణ్‌ను, వారికి జత కలసిన బీజేపీ నాయకులు కల్లబొల్లి మాటలను ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గుంతకల్లు ఎమ్మెల్యేగా వై వెంకట్రామిరెడ్డిని, ఎంపీగా శంకరనారాయణను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో రూరల్ బూత్ కన్వీనర్ ఆర్‌సీ వెంకట్రామిరెడ్డి, బీసీ, ఓసీ సంఘం డైరెక్టర్లు దత్తు, కుమ్మెత లక్ష్మి, జీ రాజశేఖర్‌రావు, పార్వతీశ్వర్‌రెడ్డి, అబ్దుల్‌రజాక్, కే మహబూబ్‌భాష, ఫర్యాద్, గౌస్, సర్పంచ్‌లఫోరమ్ అధ్యక్షుడు మూలి నాగేశ్వర్‌రెడ్డి, సూర్యనారాయణరెడ్డి, ముకుందా, మనోజ్‌కుమార్, హుశేన్, వెంకటేష్, రామాంజి, కృష్ణారెడ్డి, మాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు వీరా ప్రచారం

పుట్లూరు: మండలంలో ఆదివారం ఆరు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ నాగేశ్వరరావు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. శనగలగూడూరులో ఉదయం 7.30 గంటలకు ప్రచార కార్యక్రమం ప్రారంభమై తక్కళ్లపల్లి, పోతిరెడ్డిపల్లి, గాండ్లపాడు, ఎస్.తిమ్మాపురం, కొండేపల్లి గ్రామల్లో కొనసాగుతుందన్నారు. కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని ఆయన కోరారు.

వైఎస్సార్‌సీపీని మరోసారి గెలిపించండి

గుత్తి: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, పార్టీ పట్టణ కన్వీనర్ పీరా, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు శ్రీనివాసరెడ్డి, బళ్లారి రాజ్‌కుమార్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో శనివారం వారు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌ను మరోసారి సీఎం చేసుకుందామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఖాజాఖాన్, వరదరాజులు, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి బేడల వెంకటరాముడు, మధుసూదన్‌రెడ్డి, నాయకులు మైనుద్దీన్, హరినాథ్ రెడ్డి, మురళిఆచారి, అంగడి బాషా, అబ్దుల్, గద్దల మస్తాన్, షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో 30 కుటుంబాల చేరిక



వైఎస్సార్‌సీపీలోకి చేరిన వారితో ఎమ్మెల్సీ శివరామిరెడ్డి

గుంతకల్లు రూరల్: మండలంలోని గుండాల గ్రామానికి చెందిన 30 కుటుంబాలు శనివారం ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నుంచి వైఎస్సార్సీపీలో చేరారు. ఎమ్మెల్సీ శనివారం సాయంత్రం అమీన్‌పల్లి, గుండాల గ్రామాల్లో ఆత్మీయ పలకరింపు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గుండాల గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు కిష్టప్ప గౌడ్, రామచంద్ర గౌడ్, రాముడు, సురేంద్ర గౌడ్, హనుమేష్ గౌడ్, టీ హనుమేష్, రవి గౌడ్, భీమలింగ గౌడ్, ప్రసాద్ చౌదరి, వాల్మీకీ సురేష్, వాల్మీకీ నరసింహులు, గొల్ల భీమలింగ, వెంకట్రాముడు గౌడ్, దేవేంద్ర గౌడ్, రాఘవేంద్ర గౌడ్ తదితరుల ఆధ్వర్యంలో దాదాపు 30 కుటుంబాల సభ్యులకు ఎమ్మెల్సీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరామని వారు తెలిపారు.

వైఎస్సార్‌సీపీలోకి లారీ అసోసియేషన్ నాయకులు



ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన లారీ అసోసియేషన్ నాయకులు

గుంతకల్లుటౌన్: గుంతకల్లు మార్కెట్‌యార్డు చైర్మన్ ఎస్వీఆర్ మోహన్, వైఎస్సార్‌సీపీ పట్టణ మాజీ అధ్యక్షుడు ఎద్దుల శంకర్ ఆధ్వర్యంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు వైఎస్సార్‌సీపీలోకి చేరారు. శనివారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లారీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఎస్వీఆర్ శ్రీనివాసులు, కోశాధికారి శ్రీధర్, నాయకులు దౌలాతో పాటు 50 మంది ఓనర్లు, డ్రైవర్లు, క్లీనర్లకు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఎఫ్‌సీఐ ఉన్నతాధికారులతో చర్చించి లారీ రవాణారంగంపై ఆధారపడిన వారికి స్థానికంగానే ఉపాధి కల్పించడంలో ఎమ్మెల్యే వైవీఆర్ చేసిన కృషిని అసోసియేషన్ నాయకులు కొనియాడారు. వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే వారిని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ లింగన్న, పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాసులు, సాంబ, తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి సీం జగన్

గుత్తి: పేద పక్షపాతి, సంక్షేమ సారధి వైఎస్ జగన్‌ను మళ్లీ సీఎం చేసుకోవాలని వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనార్టీ జిల్లా అధ్యక్షులు వైపీ బాబు కోరారు. గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని స్వీపర్స్ కాలనీ(24వ వార్డు)లో శనివారం చర్చిల పాస్టర్లు, కాలనీవాసులు, కార్యకర్తలతో కలసి ఆయన ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా వై. వెంకటరామిరెడ్డి, ఎంపీగా శంకరనారాయణను గెలిపించాలని కోరారు. సంక్షేమ పథకాల కొనసాగింపు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో ఆయా చర్చిల పాస్టర్లు వాసు అనిల్ కాంత్, అబ్రహామయ్య, సాల్మన్ రాజ్, జాకబ్ తదితరులు పాల్గొన్నారు.

'స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయను'

గుంతకల్లు: తాను స్వతంత్ర అభ్యర్థిగా గుంతకల్లు అసెంబ్లీ నియోజకవర్గం పోటీ చేస్తున్నట్లు వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు డేరంగుల ఉదయ్‌కిరణ్ శనివారం ఓ ప్రకటనలో ఖండించారు. బీసీలు బాగుపడాలంటే జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలన్నారు. బీసీలంతా వైఎస్సార్‌సీపీ వైపే ఉన్నరని, రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి సీఎం జగన్, ఎమ్మెల్యే వైవీఆర్‌కు మద్దతుగా నిలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమన్నారు.

సంక్షిప్త సమాచారం

నేడు పాలిసెట్ మోడల్ పరీక్ష

గుత్తి: పట్టణ శివారులోని అనంతపురం రోడ్డులో ఉన్న గేట్స్ ఇంజినీరింగ్ కాలేజీలో ఆదివారం పాలిసెట్ మోడల్ పరీక్షను నిర్వహిస్తున్నట్లు కరస్పాండెంట్ వీకే పద్మావతమ్మ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆమె ఓ ప్రకటన విడుదల చేశారు. పాలిసెట్ ద్వారా ఇంజినీరింగ్ స్ట్రీమ్ డిప్లొమా కోర్సుల్లో చేరబోయే విద్యార్థులకు ఈ మోడల్ ఎగ్జామ్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అంతే కాకుండా ఈ నెల 27న జరగబోయే పాలిసెట్ ఎగ్జామ్‌కు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. పాలిసెట్ మోడల్ పరీక్షకు హాజరయ్యే వారు ఉదయం 9 గంటలకే గేట్స్ కాలేజీకి చేరుకోవాలని కరస్పాండెంట్ సూచించారు.

పోలీసుల కవాతు

పుట్లూరు: మండలంలోని ఎల్లుట్ల, మడుగుపల్లి, గరగుచింతలపల్లి, పుట్లూరు, గూడూరు గ్రామాల్లో శనివారం సీఐ సుబ్రమణ్యం ఆధ్వర్యంలో బీఎస్‌ఎఫ్ సిబ్బంది కవాతు నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ హేమాద్రి, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫాం పంపిణీ

గుత్తి రూరల్: మండలంలోని బేతాపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా తెలుపు రంగు యూనిఫాం పంపిణీ చేశారు. శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో గుత్తి లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు ఎల్‌వీ కృష్ణారెడ్డి జ్ఞాపకార్థం ఆయన సతీమణి ఎల్.రాధ, కుమారుడు డాక్టర్ ఎల్.మధుసూదన్‌రెడ్డి పాఠశాలలోని 5, 6 తరగతులకు చెందిన 75 మంది విద్యార్థులకు యూనిఫాం అందించారు. హెచ్ఎం మహాలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన

తాడిపత్రి అర్బన్: అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు సమయస్ఫూర్తితో వ్యవహరించాలని అగ్నిమాపకశాఖాధికారి మోహన్‌బాబు సూచించారు. అగ్నిమాపక వారోత్సవాల ముగింపు సందర్భంగా శనివారం అగ్నిమాపక కేంద్రంలో టెక్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులకు అగ్నిప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అన్నదమ్ముల మధ్య ఘర్షణ

పెద్దవడుగూరు: మండలంలోని భీమునిపల్లిలో బసిరెడ్డి శ్రీరాములు, బసిరెడ్డి చెన్నారెడ్డి కుటుంబాల మధ్య ఘర్షణ చోటు చేసుకొంది. రెండు రోజుల క్రితం జరిగిన శ్రీరామనవమి ఉత్సవం కార్యక్రమంలో ఇరువురి మధ్య వాగ్వాదం చోటు చేసుకొంది. ఈ క్రమంలో రెండు కుటుంబాలు శనివారం ఘర్షణ పడ్డాయి. ఈ ఘర్షణ లో బసిరెడ్డి శ్రీరాములుకు గాయాలవడంతో.. బాధితుడి ఫిర్యాదు మేరకు చెన్నారెడ్డి, అతడి కుమారులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. సాయంత్రం పోలీసులు గ్రామానికి వెళ్లి ఘర్షణలకు పాల్పడవద్దని, ఎవరైనా శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే సహించబోమని హెచ్చరించారు.

చలివేంద్రం ప్రారంభం

బుక్కరాయసముద్రం: మండల కేంద్రంలో ఎంప్లాయిస్ రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం చలివేంద్రం ప్రారంభించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు సూర్యనారాయణ, సభ్యులు నాగేంద్ర, శివ కుమార్, ప్రభాకర్, వీరభద్రప్ప, శ్రీనివాస్ మూర్తి, శ్రీనివాసులు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.